www.aksharadarbar.com
శనివారం 20, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :142 | పేజీలు : 05 | వెల : 05

ముంపు ప్రాంతాల్లో కలెక్టర్

- భారీ వర్షంలో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటన
- అత్యవసర బోట్లు, పునరావాస కేంద్రాల పరిశీలన

04

పలిమేల మండలంలోని ప్రభావిత ప్రాంతాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం పర్యటించారు. మండలంలోని దమ్మురు, బూర్గు గూడెం పలిమెల, పంకెన, సర్వాయిపేట గ్రామాలను సందర్శించి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ గోదావరి ప్రవాహం పెరిగి గ్రామాల్లో వరద నీరు వచ్చి చేరితే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

- అక్షర దర్బార్, మహాదేవపూర్

అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు పోలీసుల అధికారులకు ఆదాయ మార్గాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గతంలో మద్యం దుకాణాలతోపాటు కలప స్మగ్లర్లు, నల్లబెల్లం వ్యాపారులు, క్వారీల నిర్వాహకుల నుంచి నెలనెలా ముడుపులు ముట్టేవని తెలిసింది. గుడుంబా తయారీకి నల్లబెల్లం వినియోగం తగ్గడంతోపాటు కలప స్మగ్లింగ్ క్రమంగా బలహీనపడటంతో కొత్త దారులు పోలీసులకు ఆమ్ దాన్ పెంచుతున్నాయి. ప్రస్తుతం పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పెరిగిపోవడంతో పలు పోలీస్ స్టేషన్లకు, కొందరు ఎస్ హెచ్‌వోలకు, ఇతర అధికారులకు నెలనెలా ఫిక్స్‌డ్ అమౌంట్ అందుతుందనేది ప్రచారంలో ఉంది. దీంతోపాటు వివిధ పోలీసు స్టేషన్లు, కొందరు అధికారులకు మద్యం షాపుల నుంచి నెల వారీ మామూళ్లు వస్తున్నట్లు కూడా ప్రచారంలో ఉంది. కొన్ని ఠాణాల అధికారులకు కొందరికి క్వారీలు, సెటిల్ మెంట్లు, ఇతర మార్గాల ద్వారానూ ముడుపులు చేరుతున్నట్లు టాక్ ఉంది. లెటెస్ట్ గా మట్టి వ్యాపారుల నుంచీ కొందరు పోలీసులకు ముడుపులు ముడుతునట్లు తెలుస్తోంది. ఇలాంటి ఘటనే తాజాగా వెలుగులోకి వచ్చింది. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

అక్రమ సంపాదనకు పెరుగుతున్న మార్గాలు

పోలీసులకూ మట్టి మామూళ్లు!

- కొందరికి కాసులు కురిపిస్తున్న మద్యం, మైనింగ్, సెటిల్ మెంట్లు, పీడీఎస్ బియ్యం
- తాజాగా కొందరికి మట్టి మాఫియా నుంచి ముడుపులు
- ఇటీవల నగర శివార్లలోని రెండు ఠాణాలకు ఆమ్యామ్యాలు అందినట్లు ప్రచారం
- 'అక్షర దర్బార్' కథనంపై నిఘా విభాగాల ఆరా
- ఈ క్రమంలోనే వెలుగులోకి పోలీసులకూ మట్టి ముడుపుల అంశం
- ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో ఇంజినీర్ల లొల్లి కలకలం

02



మద్యం తాగించి ఇద్దరు మహిళలపై లైంగికదాడి

- నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో దారుణం
- నిందితులు వినోద్ సింగ్, గజానంద సింగ్ అరెస్ట్

02

చట్టాలు కఠినంగా అమలవుతున్నా మహిళలపై లైంగిక దాడులు ఆగడంలేదు. రోజురోజుకూ మహిళలు,చిన్నారులపై లైంగికదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఇలాంటి దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది.ఇద్దరు మహిళా కూలీలపై రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు మద్యం తాగించి లైంగికదాడికి పాల్పడటం కలకలం రేపింది. మహిళలను కారులో తీసుకెళ్లి మద్యం తాగించి దారుణానికి ఒడిగట్టిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.నాగర్ కర్నూల్ జిల్లా శ్రీశైలం - హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలోని హాజీపూర్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

- అక్షర దర్బార్, అచ్చంపేట

ఇదేమిటి..?

- పోలీస్ స్టేషన్ పైన ఖాళీ మద్యం బాటిల్, పనికి రాని వస్తువులు
- పరిశుభ్రత లోపించడంపై సీపీ అంబర్ కిషోర్ ఝా సీరియస్
- చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

03

ప్రభుత్వ సలహాదారుగా కేకే బాధ్యతలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కే కేశవరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు.

02

అక్రమ సంపాదనకు పెరుగుతున్న మార్గాలు

పోలీసులకూ మట్టి మామూళ్లు !

'అక్షర దర్బార్' కథనంపై నిఘా విభాగాల ఆరా

- కొందరికి కాసులు కురిపిస్తున్న మద్యం, మైనింగ్, సెటిల్ మెంట్లు, పీడీఎస్ బియ్యం
- తాజాగా కొందరికి మట్టి మాఫియా నుంచి ముడుపులు
- ఇటీవల నగర శివార్లలోని రెండు ఠాణాలకు ఆమ్యామ్యాలు అందినట్లు ప్రచారం
- ఈ క్రమంలోనే వెలుగులోకి పోలీసులకూ మట్టి ముడుపుల అంశం
- ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో ఇంజినీర్ల లొల్లి కలకలం

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు పోలీసుల అధికారులకు ఆదాయ మార్గాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గతంలో మద్యం దుకాణాల తోపాటు కలప స్మగ్లర్లు, నల్లబెల్లం వ్యాపారులు, క్వారీల నిర్వాహకుల నుంచి నెలనెలా ముడుపులు ముట్టేవని తెలిసింది. గుడుంబా తయారీకి నల్లబెల్లం వినియోగం తగ్గడంతోపాటు కలప స్మగ్లింగ్ క్రమంగా బలహీనపడటంతో కొత్త దారులు పోలీసులకు ఆమ్దాన్ పెంచుతున్నాయి. ప్రస్తుతం పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పెరిగిపోవడంతో పలు పోలీస్ స్టేషన్లకు, కొందరు ఎస్ హెచ్‌వోలకు, ఇతర అధికారులకు నెలనెలా ఫిక్స్‌డ్ అమౌంట్ అందుతుందనేది ప్రచారంలో ఉంది. దీంతోపాటు వివిధ పోలీసు స్టేషన్లు, కొందరు అధికారులకు మద్యం షాపుల నుంచి నెలవారీ మామూళ్లు వస్తున్నట్లు కూడా ప్రచారంలో ఉంది. కొన్ని ఠాణాల అధికారులకు కొందరికి క్వారీలు, సెటిల్‌మెంట్లు, ఇతర మార్గాల ద్వారానూ ముడుపులు చేరుతున్నట్లు టాక్ ఉంది. లెటెస్ట్ గా మట్టి వ్యాపారుల నుంచీ కొందరు పోలీసులకు ముడుపులు ముడుతునట్లు తెలుస్తోంది. ఇలాంటి ఘటనే తాజాగా వెలుగులోకి వచ్చింది.

ఇంజినీర్ల లొల్లితో...

రోజురోజుకూ మట్టి వినియోగం పెరిగిపోతుండంతో పట్టణాలు, నగరాల్లో ఫుల్ డిమాండ్ ఏర్పడింది. దీంతో మట్టి తరలింపునకు కూడా మాఫియా తయారైంది. ఇటుక బట్టీల తయారీ, ప్రభుత్వ అవసరాల కోసం అనుమతులు తీసుకొని చెరువుల్లో నుంచి మట్టిని తరలిస్తున్నారు. నీటిపారుదలశాఖ నుంచి గోరంత అనుమతి పొంది కొండంత తవ్వకాలు జరుపుతున్నారు. ఇరిగేషన్ అధికారులకు మామూళ్లు ముట్టజెప్పుతున్నప్పటికీ అక్రమ మట్టి దందాకు పోలీసుల సహకారం కూడా అవసరమవుతోంది. ఇదే ప్రస్తుతం కొందరు పోలీసులకు కాసులు కురిపిస్తోంది. తమ వాహనాలను అడ్డుకోకుండా కాంట్రాక్టర్లు ఆయా ప్రాంతం పరిధిలోని కొందరు పోలీసు అధికారులకు ముడుపులు ముట్టజెప్పుతుండటం ఇపుడు చర్చనీయాంశమైంది. మట్టి కాంట్రాక్టర్ల నుంచి దండుకున్న సొమ్ములో వాటాల్లో తేడా రావడం వల్ల ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో హనుమకొండ జిల్లాలోని ఓ డివిజన్ కార్యాలయంలో ఇద్దరు అధికారుల మధ్య గొడవ జరిగిన విషయం తెలిసిందే. ఈ అధికారుల గొడవ బయటకు రావడంతో కొందరు పోలీసులకు కూడా మట్టి ముడుపులు ముడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది.

నిఘా విభాగాల ఆరా

అక్షరదర్బార్ పత్రికలో శుక్రవారం 'మట్టి ముడుపులు' శీర్షికన ప్రచురితమైన కథనం నీటిపారుదల శాఖలో కలకలం రేపింది. హనుమకొండ జిల్లాలోని చింతగట్టు కేంద్రంగా పని చేస్తున్న ఓ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో మట్టి కాంట్రాక్టర్ల నుంచి దండుకున్న ముడుపుల పంపకాల్లో తేడా వచ్చి టెక్నికల్ డీఈఈ, ఈఈల మధ్య లొల్లి జరిగిన విషయాన్ని వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.
'అక్షరదర్బార్' కథనంతో రంగంలోకి దిగిన నిఘా విభాగాల అధికారులు ఈ ఘటనపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే కొందరు పోలీసులకూ కాంట్రాక్టర్లు ముడుపులు ఇచ్చిన అంశం బయటకు వచ్చింది. నగర శివార్లలోని రెండు పోలీస్ స్టేషన్లకు స్టేషన్‌కు రూ. 4 లక్షల చొప్పున మొత్తం రూ. 8 లక్షలను చెరువుల్లోని మట్టి తరలింపు కోసం అనుమతులు పొందిన కాంట్రాక్టర్లు కొందరు పోలీసులకు ముట్టజెప్పినట్లు నిఘా విభాగాల అధికారుల దృష్టికి వచ్చిందని సమాచారం. నగర శివార్లలో ఉన్న ఈ రెండు పోలీస్ స్టేషన్లు కూడా ఇంజనీర్లు గొడవ పడిన ఇరిగేషన్ డివిజన్ పరిధిలోనివే కావటం గమనార్హం. ఇతర మండల్లాల్లోనూ మట్టి తరలింపు సమయంలో మాఫియా నుంచి సంబంధిత పోలీస్ స్టేషన్లలో కొన్నింటికి పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అసలేం జరుగుతోందనే అంశంపై నిఘా వర్గాలు మరింత లోతుగా ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఫలితంగా ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ రూ.కోట్ల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తుంటే కొందరు అధికారులు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తుంది.

ప్రభుత్వ సలహాదారుగా కేకే బాధ్యతలు

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కే కేశవరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కేశవరావును తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సెక్రటేరియట్‌లో ఇవాళ కేకే తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి దీపా దాస్ మున్షీ, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గణేష్, కాలే యాదయ్య, ఎంపీ మల్లు రవి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి హాజరై కేకేకు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ చీఫ్‌గా, మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా కేకే పనిచేశారు. ఇటీవల బీఆరెస్ నుంచి తిరిగి కాంగ్రెస్‌లో చేరిన కేకే తన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఆయనను ప్రభుత్వ సలహాదారుగా నియమించారు.

మద్యం తాగించి ఇద్దరు మహిళలపై లైంగికదాడి

- నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో దారుణం
- నిందితులు వినోద్ సింగ్, గజానంద సింగ్ అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

అక్షర దర్బార్, అచ్చంపేట : చట్టాలు కఠినంగా అమలవుతున్నా మహిళలపై లైంగిక దాడులు ఆగడంలేదు. రోజురోజుకూ మహిళలు, చిన్నారులపై లైంగికదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఇలాంటి దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇద్దరు మహిళా కూలీలపై రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు మద్యం తాగించి లైంగికదాడికి పాల్పడటం కలకలంరేపింది. మహిళలను కారులో తీసుకెళ్లి మద్యం తాగించి దారుణానికి ఒడిగట్టిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. నాగర్ కర్నూల్ జిల్లా శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలోని హాజీపూర్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బల్మూర్ మండలంలోని వేర్వేరు గ్రామాలకు చెందిన ఇద్దరు మహిళా కూలీలు అచ్చంపేటకు వచ్చి రోజువారీ కూలీ పని చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కూడా వారు పని కోసం అచ్చంపేటకు రాగా.. పట్టణంలోని గ్రానైట్ మార్బుల్ కంపెనీకి చెందిన వినోద్ సింగ్, గజానంద సింగ్ అనే ఇద్దరు వ్యక్తులు తమ ఇంట్లో పని ఉందని కూలీ మాట్లాడుకొని ఇద్దరు మహిళలను తీసుకెళ్లారు. ఇంటిని శుభ్రం చేయించుకున్నారు. పని పూర్తయ్యాక మాటల్లో దింపి, మభ్యపెట్టి మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇద్దరు మహిళలను కారులో ఎక్కించుకుని నల్గొండ జిల్లా డిండివైపు తీసుకెళ్లి మద్యం తాగించారు. శ్రీశైలం– హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలోని హాజీపూర్ శివారు ప్రాంతంలో కారు నిలిపి మత్తులో ఉన్న ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి సాయంత్రం 6 గంటల సమయంలో అచ్చంపేట శివారులో మహిళలను దింపగా వారు నిలబడలేని స్థితిలో ఉన్నారు. గమనించిన స్థానికులు డయల్ 100కు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని మహిళలను కుటుంబసభ్యులకు అప్పగించారు. బాధితుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగికదాడి కేసుతోపాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్ స్పెక్టర్ రవీందర్ తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదు

- మాయ మాటలతో పదేండ్లు ప్రజలను మోసం చేసిండ్రు..
- డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో వినయ్ భాస్కర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు
- డ్రా ద్వారా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూంల పంపిణీ
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ : బీఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రావడం లేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ (ప్రజాభవన్) కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. ఈసందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. పదేండ్లు ప్రజలను మోసం చేసిందే కాక మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాయ మాటలతో పాలన సాగించిందని దుయ్యబట్టారు. మీడియా వల్లే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అనటం సిగ్గుచేటన్నారు. డబుల్ బెడ్ రూంల విషయంలో మాజీ ఎమ్మెల్యే ఏజెంట్లను పెట్టి డబ్బులు వసూల్ చేసిండని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో నిట్ ప్రొఫెసర్ పాండురంగ రావు కోర్టులో కేసు వేశారని, అక్రమంగా నిర్మించిన 600 ఇండ్లు కూల్చి వేయాలని కోర్ట్ ఆర్డర్ ఇచ్చిందన్నారు. నియోజకవర్గంలో 1200 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు బీఆర్ఎస్ కట్టితే ఎందుకు లబ్దిదారులకు అందజేయలేదని ప్రశ్నించారు. డ్రా సిస్టమ్ ద్వారా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గం పరిధిలో ప్రతి అర్హుడికి ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి రూ. పది కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి రూ. 3 కోట్లు అదనంగా మంజూరు చేసుకున్నామని తెలిపారు. ఒకే అభివృద్ధి పనికి రెండు సార్లు బిల్లులు తీసుకున్న ఘనులు గత పాలకులని విమర్శించారు. కమిషన్ ఇవ్వలేదని అభివృద్ధి పనులను మాజీ ఎమ్మెల్యే చేయలేదని విమర్శించారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అంగన్ వాడీ కేంద్రాల్లో
ప్రీ-ప్రైమరీ విద్య

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- బచ్చన్నపేట మండలంలో పర్యటన
- అంగన్‌వాడీ సెంటర్, టీజీ మోడల్ స్కూళ్ల తనిఖీ
- చిన్నారులతో అక్షరాభ్యాసం..

అక్షరదర్బార్, జనగామ : ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యను అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా కలెక్టర్ కు చిన్నారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పూల మొక్కను నాటి, జ్యోతి ప్రజ్వలన గావించి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడీలోని 3 ఏళ్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ ప్రైమరీ విద్యకు సంబంధించిన మెటీరియల్ ను పరిశీలించి, సంబంధిత టీచర్లను అభినందించారు. ఈ క్రమంలో బొమ్మరిల్లు, కార్నర్స్, ప్రొఫైల్ బ్యాగ్స్, జూ పార్క్ వంటి ప్రీ ప్రైమరీ విద్యా మెటీరియల్ ను తనిఖీ చేశారు. అలాగే పిల్లలు చెప్పే కథలను, అంగన్వాడీలో చిన్నారులకు నిర్వహించే తదితర కార్యక్రమాలను పర్యవేక్షించారు. చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించి, 3-5 ఏళ్ల వయసు గల పిల్లలు అంగన్వాడీల్లో చేర్పించాన్నారు.

చిన్నారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

వారికి ప్రీ ప్రైమరీ విద్యను అందించేందుకు శిక్షణ పూర్తైన అంగన్వాడీ టీచర్లు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. అలాగే పిల్లల ఎదుగుదలపై అవగాహన కల్పించారు. వారవారం కేంద్రానికి వచ్చి తమతమరి పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు కొలతలను పర్యవేక్షించాలని సూచించారు. ఆరోగ్యలక్ష్మి పథకం కింద అందించే పౌష్టికాహారం గురించి, కేంద్రాలకు వచ్చే భోజనం తింటున్నారా ? లేదా ? అని గర్భిణులు, బాలింతలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ ఐదు సార్లు శుచిరుచికరమైన ఆహారాన్ని తీసుకోవాలని, గుడ్లు, పాలు, పప్పు వంటి బలమైన భోజనాన్ని తినాలని, తల్లీబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు.
అనంతరం బచ్చన్నపేట మండలంలోని టీజీ మోడల్ పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే ఆహారాన్ని పర్యవేక్షించారు. పరిశుభ్రత పాటిస్తూ, విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల కింద ఉన్న తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల అకాడమిక్ కు సంబంధించిన మార్కులను, మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము, జీసీడీఓ గౌసియా బేగం, సీడీపీఓ రమాదేవి, తహసీల్దార్ విశాలాక్షి, సూపర్‌వైజర్ కవిత, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై వాగును పరిశీలిస్తున్న పోలీసులు

కాటారం సబ్ డివిజన్‌లో
దంచికొట్టిన వాన

- ఆయా రాకపోకలకు అంతరాయం
- అప్రమత్తమైన అధికారులు

అక్షర దర్బార్,కాటారంఃమూడు రోజుల నుండి రికాం లేకుండా కురుస్తున్న వర్షానికి కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం,మహదేవపూర్,పలిమెల,మల్హర్,మహాముత్తారం మండలాలు తడిసిముద్దవుతున్నాయి.కాటారం,మహాముత్తారం మండలాల్లో వాగులు వంకలు పొంగుతూ మత్తళ్లు పోస్తుండగా కల్వర్టులపైనుండి వరదలు ప్రవహిస్తున్నాయి.దీంతో కాటారం–మేడారంకు గల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.కాటారం మండలంలో పోతుల్వాయి,బొప్పారం,గంగారం,గుండ్రాతిపల్లి గ్రామాల్లో గల కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి.పలు గ్రామాల్లోని పంట పొలాల్లోకి నీరు చేరడంతో పంటలు నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అప్రమత్తమైన అధికారులు

కాటారం సబ్ డివిజన్ పరధిలో అధికశాతం వర్షపాతం నమోదవుతుండడంతో జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో రివ్యూలు చేపడుతూ రక్షణ చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడూ సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో అప్రమత్తమైన కాటారం,మహాముత్తారం మండలాల పోలీస్ శాఖ, అధికారులు ప్రమాదాలు చోటుచేసుకునే కల్వర్టుల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి దాటకుండా చర్యలు తీసుకుంటున్నారు.శనివారం కాటారం సీఐ నాగార్జున రావు,ఎస్సై అభినవ్,మండల ప్రత్యేక అధికారి సంజీవరావులు గంగారం గ్రామాన్ని సందర్శించి కల్వర్టు వద్ద పరిస్థతి సమీక్షించి గ్రామ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఇదేమిటి..?

- పోలీస్ స్టేషన్ పైన ఖాళీ మద్యం బాటిల్, పనికి రాని వస్తువులు
- పరిశుభ్రత లోపించడంపై సీపీ అంబర్ కిషోర్ ఝా సీరియస్
- చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

అక్షరదర్బార్, చెన్నారావుపేట: వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఇటీవలి కాలంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరుతో పాటు పోలీస్ స్టేషన్ల నిర్వహణను ఆయన క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీల ద్వారా పరిశీలిస్తున్నారు. విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులు, సిబ్బందిని మందలిస్తున్నారు. తాజాగా శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేటలోని పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ జరిపారు. రికార్డులతోపాటు పరిసరాలను పరిశీలించారు. పోలీసు స్టేషన్ పైన ఉన్న గార్డ్ రూంనూ పరిశీలించారు. ఈ క్రమంలో ఠాణాపై, గార్డు రూమ్ పక్కన ఓ ఖాళీ మద్యం బాటిల్ ఉండటం, పనికిరాని వస్తువులు కూడా పేరుకు పోయి ఉండటం, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచక పోవడం పట్ల స్టేషన్ అధికారి, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ ఇన్ స్పెక్టర్ చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

పోలీస్ అధికారులను మందలిస్తున్న సీపీ

దీపాదాస్ ను కలిసిన
శ్రీనివాసాచారి

అక్షర దర్బార్, హనుమకొండ: హనుమకొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, జీవీఎస్ శ్రీనివాసచారి శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షిని కలిశారు. తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసి ఆమెను దుశ్సాలువాతో సన్మానించారు. తన బయోడేటా అందజేసి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో బోర్డు మెంబర్ గా తనకు అవకాశం కల్పించాలని దీపాదాస్ మున్షిని ఆయన కోరారు. గత నలభై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం శ్రీనివాస చారి శ్రమిస్తున్నట్లు ఆయన వెంట ఉన్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ దీపాదాస్ మున్షికి వివరించారు.

దీపాదాస్ మున్షితో శ్రీనివాసా చారి

మారిన పాఠశాలల
పని వేళలు

అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రభుత్వ హైస్కూళ్ల నిర్వ హణ వేళల్లో తెలంగాణ సర్కార్ కీలక మార్పులు చేసింది. హైస్కూల్స్ వేళలను ప్రాథమిక పాఠశాలల వేళలతో సమానంగా చేస్తూ ఆదేశాలు జారీచేసింది. ఇప్పటి వరకు ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభమై సాయంత్రం 4:45 గంటలకు క్లోజ్ అయిన హైస్కూల్స్... ఇక నుంచి ఉదయం 9 గంటలకు మొదలై సాయంత్రం 4:15 గంటల వరకు కొనసాగనున్నాయి. సికింద్రాబాద్, హైదరాబాద్ లో ఉదయం 8:45 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విద్యార్థులు, తల్లిందండ్రులు గమనించాలని విద్యాశాఖ కోరింది.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వర్షాల నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాలు

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా వాగులు, చెరువుల్లో పెద్ద స్థాయిలో వరద నీరు వస్తుందడంతో ముందు జాగ్రత్తగా పోలీస్ కమిషనర్ పోలీస్ శుక్రవారం అధికారులను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వరద నీరు ప్రవహించే వాగులు, చెరువులపై పోలీసులు దృష్టి పెట్టాలని, వాగుల్లో నీటి ప్రవాహంపై పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి వరద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ముఖ్యంగా ట్రై సిటీతో పాటు, గ్రామాల్లో గతంలో ముంపునకు గురైన ప్రాంతాలను సందర్శించి.. ఒక వేళ ఈ వర్షాలకు నివాస ప్రాంతాలు ముంపుకు గురైయ్యే అవకాశాలు ఉంటే అధికారులు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలతో పాటు సంబంధిత ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని పోలీస్ కమిషనర్ ఝా అధికారులను అదేశించారు.

మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

- అస్తవ్యస్తంగా అంగన్వాడీ కేంద్రాలు
- క్షేత్రస్థాయిలో కానరాని అధికారుల తనిఖీలు...
- పలుచోట్ల డుమ్మాకొడుతున్న టీచర్లు...
- బాలింతలకు, గర్భిణీలకు, నవజాత శిశువులకు అందని పోషకాలు

అంగన్ వాడీ కేంద్రాల్లో
సమయపాలన ఏది?

అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది.సెంటర్లలో ఆలనా పాలనా రోజురోజుకు కరువవుతుంది.అంగన్వాడి సెంటర్ లపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాలను సఫలం చేయడంలో విఫలవుతున్నారు.ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత అధికారులు పని చేయాలనే నిబంధనలు ఉన్నాయి.కానీ అలా తెరచిన దాఖలాలు చాలాచోట్ల కానరాడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సమయపాలనే వర్తించదట.తాము వచ్చి వెళ్ళిందే టైం అంట.నిత్యం అంగన్వాడి కేంద్రాల పనితీరును తనిఖీ చేయాల్సిన సూపర్వైజర్లు, సిడిపిఓ దానిని విస్మరించినట్లు విమర్శలు బహిరంగంగానే వస్తున్నాయి.అంగన్వాడి సెంటర్ల నుంచి గర్భిణీలకు,నవజాత శిశువులకు, బాలింతలకు అందాల్సిన పోషణ పదార్థాలు క్రమంగా అందడం లేదని ఆయా సెంటర్ల బాలింతలు గర్భిణీలు చెబుతున్న మాట...

సమయపాలన వర్తించదా?

ఉమ్మడి కేసముద్రం మండలంలో నాలుగు సెక్టార్ లు ప్రస్తుతం నడుస్తున్నాయి.వీటిలో వివిధ గ్రామాల పరిధిలో అంగన్వాడి కేంద్రాలున్నాయి.ఈ సెంటర్లలోని అంగన్వాడి టీచర్లు,ఆయాలు సమయపాలనే పాటించడం లేదు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు టీచర్లు ఉండాల్సి ఉండగా,కొంతమంది టీచర్లు అంగన్వాడీ కేంద్రాలను 10 గంటల తర్వాత తెరుస్తున్నారు రెండు గంటలకే సెంటర్లను మూసేస్తున్నారు.వారు సమయానికి రాకుండా ఇష్టానుసారంగా వస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది.పలుచోట్ల అంగన్వాడి సెంటర్ల లోని ఆయాలే అన్ని చూసుకుంటునట్లు సమాచారం...

సిడిపిఓ, సూపర్ వైజర్ల జాడేది..?

అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సమయపాలన సక్రమంగా అమలు చేసే బాధ్యత సూపర్ వైజర్లదే.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు ఆ ప్రాంతంలోని ఐదేళ్ల చిన్నారులతోపాటు బాలింతలకు పోషకాహారంతో పాటు పలు విషయాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత టీచర్లదే.వీరు ఈ పనులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అనే అంశాన్ని సూపర్వైజర్లు సిడిపిఓ పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలి.అయితే సూపర్వైజర్లు మాత్రం అలాంటి పరిశీలనలు చేసినట్లు కనిపించడం లేదు.కొన్ని కేంద్రాలలోని టీచర్లు సూపర్వైజర్లతో కుమ్మక్కై బాధ్యతారాహిత్యంగా పనిచేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

క్షేత్ర స్థాయిలో నెరవేరని లక్ష్యాలు...

పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారులు బాలింతలు గర్భిణీలను గుర్తించి వారికి పోషణ విలువలు గల ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను నిర్వహిస్తుంది. క్షేత్రస్థాయిలో ఈ లక్ష్యాలు నీరుగారుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది .పలు అంగన్వాడి సెంటర్లలో ఆయాలదే ఇష్టారాజ్యంగా నడుస్తుంది. అంగన్వాడి కేంద్రాల్లో 80 శాతం మంది ఆయాలు నిరక్షరాశులే.దీంతో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు విద్యా బోధన పరిస్థితి చూస్తే ఆగమ్య గోచరంగా మారింది. మరి ఇప్పటికైనా సిడిపిఓ, సూపర్వైజర్లు స్పందించి అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు సమయపాలన పాటించే విధంగా

సమ్మక్క ప్రధాన పూజారి మృతి
- మంత్రి సీతక్క సంతాపం

అక్షర దర్బార్, తాడ్వాయి: మేడారం సమ్మక్క ఆలయ ప్రధాన పూజారి మల్లేల ముత్తయ్య(50) శనివారం ఉదయం మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న ముత్తయ్య శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయనను ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఇంట్లోనే తుదిశ్వాస విడిచారు. ముత్తయ్య మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ముత్తయ్యకు భార్య నాగమ్మతో పాటు కూతురు సాయి ప్రసన్న, కుమారుడు సాయికుమార్ ఉన్నారు. మేడారం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ముత్తయ్య మరణం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సంతాపం వెలిబుచ్చారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

అక్షర దర్బార్, వరంగల్: హై కోర్ట్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పోలీసుల సహకారంతో శనివారం ఉదయం వరంగల్ నగరం లోని భద్రకాళి చెరువు ఎఫ్ టిఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను తొలగించారు. 28 ఏసీ షేడ్స్, 78 కాంపౌండ్ వాల్స్ ను తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. సిటీ ప్లానర్ వెంకన్న సారధ్యంలో భద్రకాళి బండ్ సమీపంలోని ఎఫ్ టిఎల్ పరిధి లోగల నిర్మాణాలైన జయ నర్సింగ్ కాలేజ్ నుంచి భద్రకాళి బండ్ వరకు, సంతోషిమాత కాలనీ నుంచి బొందివాగు నాలా వరకు ఎఫ్ టిఎల్ పరిధిలో ఉన్న ఏసీ షేడ్స్, కాంపౌండ్ వాల్స్ తొలగించారు.

మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలంలోని కంటాత్మకూర్ గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ గుండెబోయిన రాజు, తాజా మాజీ ఎంపీటీసీ గుండెబోయిన లావణ్య దంపతులు పరామర్శించారు. పెద్దకళ కుటుంబానికి 25 కేజీల బియ్యం, బుస రాజయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం, పాక ఐలమ్మ కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు.

సివిల్స్ మెయిన్స్ అభ్యర్థులకు రూ.లక్ష ప్రోత్సాహకం
ఈ ఏడాది నుండే అమలు
ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు పాసైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థుల్లో అర్హులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం ప్రగతి భవన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ సహకారంతో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంచి లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అదే సమయంలో ఈ ఏడాది సివిల్స్ లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 40 మంది అభ్యర్థులు, ప్రస్తుతం సివిల్స్ కు సన్నద్ధం అవుతున్న వారు కూడా కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామమన్నారు.

ముంపు ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీ పర్యటన

అక్షర దర్బార్, భూపాలపల్లి/మహాదేవపూర్: పలిమేల మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం పర్యటించారు. మండలంలోని దమ్మూరు, బూర్గుగూడెం, పలిమెల, పంకెన, సర్వాయిపేట గ్రామాలను సందర్శించి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. గోదావరి ప్రవాహం పెరిగి గ్రామాల్లోకి వరద చేరితే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర సేవల కోసం 9030632608, 1800425 1123 కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, పలిమెల ఎస్సై తమాషా రెడ్డి పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్ సంగెం/మల్హార్ : మొండ్రాయి గ్రామంలో ఇటీవల మరణించిన ఏడాకుల లింగం కుటుంబానికి అండగా ఉండాలని ఒక వాట్సాప్ మెసేజ్ ద్వారా ముందుకు వచ్చిన దాతలు రూ.11,900 సేకరించి లింగం కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడుదూరి సంపత్, అనుముల కుమారస్వామి, పెండ్లి పురుషోత్తం రెడ్డి, కక్కెర్ల వీరస్వామి, కక్కెర్ల సదయ్య, యారి రాములు, పోలబోయిన భద్రయ్య, కడుదూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి రూ.15వేలు అందజేత

తాడిచర్ల గ్రామానికి చెందిన తిప్పని ప్రవీణ్ గతేడాది మృతి చెందగా తాడిచర్ల జెడ్పి హైస్కూల్లో 2003-04 పదో తరగతి స్నేహితులు తిప్పని ప్రవీణ్ కుటుంబానికి అండగా నిలిచి ప్రవీణ్ భార్య రజిత పిల్లలకు రూ.15వేలు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో అర్ని ఉదయ్, బూడిద సతీష్, ఈర్ల రవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బియ్యం అందజేస్తున్న దాతలు

ఓసీపీలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

అక్షర దర్బార్, భూపాలపల్లి/మల్హార్ : తాడిచర్ల, భూపాలపల్లి పరిధిలోని ఓసిపి -1, ఓసిపి -2, ఓసిపి -3లో గురువారం కురిసిన భారీ వర్షానికి కోల్ మైనింగ్ లో నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం, మట్టి తవ్వకాలకు ఆటంకం ఏర్పడిందని ఏఎమ్మార్ పిఆర్ఓ మల్లేష్ తెలిపారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఓసిపి పనులకు ఆటంకం కలగడంతో పాటు బొగ్గు వెలికితీతకు అంతరాయం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. ఓసిపిల్లో రోడ్లు బురదమయం కావడంతో బొగ్గు, మట్టి వెలికి తీసే యంత్రాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

నీటితో ఉన్న ఓసీపీ గని

మంత్రుల పర్యటన వాయిదా

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈనెల 21న భూపాలపల్లి నియోజకవర్గంలో జరుప తలపెట్టిన రాష్ట్ర మంత్రుల పర్యటన వర్షం కారణంగా వాయిదా వేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఆయన కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గాంధీనగర్ శివారులోని ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాట్ల పనులను పరిశీలించారు. త్వరలోనే శంకుస్థాపన తేదీలను ప్రకటిస్తామని తెలిపారు.